ప్రజాశక్తి
ఆదివారం 7 సెప్టెంబర్ 2025 5 అనంతపురం





ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు

ట్రంప్ సుంకాలపై నోరుమెదపరా..?



ట్రంప్ సుంకాలను నిరసిస్తూ అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

◆ మోడీ తీరుపై వామపక్షాల ఆగ్రహం
◆ రాష్ట్రానికి నష్టం జరుగుతున్నా మౌనంలో బాబు,పవన్,జగన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అమెరికా అడ్డగోలుగా భారతదేశంపై సుంకాలు వేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపరా అంటూ వామపక్ష నాయకలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆక్వా రైతుల నష్టం చేసే టారిఫ్‌లు అమెరికా వేస్తున్నా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మౌనంగా ఉండడం సిగ్గుచేటన్నారు. భారతదేశంలో ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకరరెడ్డి, ఎస్‌యుసిఐసి జిల్లా కార్యదర్శి రాఘవేంద్రలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన నిరసనలో నల్లప్ప మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 50 శాతం సుంకాలను విధించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోందన్నారు. ఎగుమతులు, దిగుమతులపై ఇది పెను ప్రభావం చూపుతుందన్నారు. వివిధ రంగాల్లో అమెరికా- భారత్ మధ్య వాణిజ్యం రూ.11,50,000 కోట్లు ఉందన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ సుంకాల భారం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుందన్నారు. అమెరికా, ట్రంప్ మంచి మిత్రుడని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈ సుంకాలపై ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. సుంకాలపై అగ్రరాజ్యం ఎదురు నిలిచి ప్రశ్నించిందన్నారు. ఇదే బాటలో సింగపూర్ లాంటి చిన్న దేశం కూడా ట్రంప్‌ను ఎదిరించిందన్నారు. అలాంటిది 52 అంగుళాల ఛాతి చెప్పుకునే మోడీ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. పెరిగిన సుంకాలతో పత్తి, ఆక్వా, ఇనుము, ఉక్కు, జౌళి, ఫార్మాసుటికల్ రంగాలకు తీవ్ర నష్టం వాటిలుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ పన్నుల భారం రాష్ట్రంలోని అక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుందన్నారు. భారత్ నుంచి అమెరికాకు రొయ్యలు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయన్నారు. దేశం నుంచి అమెరికాకు వెళ్లే రొయ్యల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ నుంచి 60 శాతం ఉందన్నారు. సుకంఆల పెంపుతో రాష్ట్రంలో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ నష్టం వాటిల్లుతుందన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లో సముద్ర ఉత్పత్తులపై ఆధారపడి ఆక్వా రైతులు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారన్నారు. వీరంతా ఇప్పుడు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందన్నారు. ఎస్‌యుసిఐసి జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల వల్ల ఆహార ధాన్యాల ఎగుమతి తగ్గుతుందని చెప్పారు. నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తున్నామంటూ ఆ రంగానికి, రైతాంగానికి తగులుతున్న దెబ్బలను మోడీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు ఈ సుంకాలపై మౌనం వీడి ప్రధానిని నిలదీయాలన్నారు. అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నాగరాజు, ఎస్‌యుసిఐసి జిల్లా నాయకులు తబ్రేజ్, సిపిఎం నగర నాయకులు ఇర్ఫాన్, బుల్లె రాజు, శంకర్, శంషాద్, హాజీవలీ, ఆటో రామాంజనేయులు, సిపిఐ నగర నాయకులు రమణయ్య, కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను

విజయవంతం చేద్దాం

ఏర్పాట్లను పరిశీలించిన కూటమి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఈ నెల 10న అనంతపురంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమాన్ని కూటమి నాయకులందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. అనంతపురం జిఎంఆర్ ఇంద్రప్రస్థ వద్ద జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నాయకులు శనివారం పరిశీలించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డా॥పి.నారాయణ, ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు సంయుక్తంగా సభా వేదిక, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి, ఎంఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్, రాష్ట్ర నాయకులు కె.రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బివి.వెంకట రాముడుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. పార్కింగ్, భోజన వసతి, వేదిక ఏర్పాటు, భద్రత, ట్రాఫిక్ సడలింపు చర్యలు, తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల కల్పన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్ల పరిశీలన

ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో శనివారం సాయంత్రం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారి పక్కన ప్రసన్నాయనపల్లి గేటు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఇతర అధికారులు ఉన్నారు.



పార్కింగ్ స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్

హెచ్‌ఐవిపై అవగాహన 'మారథాన్'



మారథాన్‌ను ప్రారంభిస్తున్న డిఆర్‌ఒ మలోల

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు శనివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మారథాన్ రెడ్ రన్‌ను జిల్లా రెవెన్యూ అధికారి మలోల పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మారథాన్ పరుగు పందెంలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మలోల మాట్లాడుతూ యువత హెచ్‌ఐవిపై అవగాహనతో మెలగాలన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో జీవించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ హెచ్‌ఐవి నియంత్రణ కోసమే మారథాన్ నిర్వహినంచినట్లు తెలిపారు. హెచ్‌ఐవి నియంత్రణలో యువత పాత్ర కీలకమన్నారు. భవిష్యత్తులో ఎవరూ హెచ్‌ఐవికి గురి కాకూడదు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి అంటే యువత బాధ్యతాయుతంగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, సూపర్‌వైజర్ రమణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్, ఆర్‌ఆర్‌సి కోఆర్డినేటర్, జువాలజీ అధ్యాపకులు గిరిధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ కోచ్ మంజుల, ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది మురళి, నారాయణ స్వామి, రీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కిష్టప్ప, ఎయిడ్స్ నియంత్రణలో సేవలందించే ప్రాజెక్టు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

ఎడిసిసికి ఆప్కాబ్ సహకారం

ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం డిసిసిబికి ప్రత్యేకంగా ఆప్కాబ్ ప్రత్యేకంగా అన్ని రకాలైన సహాయ, సహకారాలు అందిస్తూ చేదోడు, వాదోడుగా ఉంటోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు తెలిపారు. శనివారం నగరంలోని ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఆప్కాబ్ ఛైర్మన్ సందర్శించి సీనియర్ అధికారులు, బ్యాంకు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ముందుగా ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ మంటిమడుగు కేశవరెడ్డి బ్యాంకు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా 2025-26 సంవత్సరానికి బ్యాంకు వ్యాపార లక్ష్యం రూ.2500 కోట్లు అని వివరించారు. ఇందులో డిపాజిట్ల సేకరణ రూ.650 కోట్లు అన్నారు. అలాగే ఆప్కాబ్ బ్యాంకు మొండిబకాయలకు ఒటిఎస్ త్వరితగతిన అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే చేనేత సహకార సంఘాలకు రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని కోరామన్నారు. అనంతరం ఆప్కాబ్ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రతి సిబ్బంది కష్టపడి పని చేసి బ్యాంకు 2025-26 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను కాలవ్యవధి లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒటిఎస్, చేనేతల రుణమాఫీకి ఆప్కాబ్ వారు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇఒ సురేఖరాణి, యల్లనూరు, బుక్కరాయసముద్రం పిఎసిఎస్‌ల అధ్యక్షులు, బ్యాంకు డిజిఎంలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ సెలూన్ దుకాణాలను తొలగించాలి

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

క్షవర వృత్తిదారుల ఉపాధికి గండి కొట్టేందుకు కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేసిన సెలూన్ దుకాణాలను వెంటనే తొలగించాలని నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సంచార జాతుల సంఘం కార్యాలయంలో 'కార్పొరేట్ సెలూన్లు-సంప్రదాయ క్షవర వృత్తిదారులపై ప్రభావం' అను అంశంపై పట్టణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన కులసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గిలి రమేష్, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, రజక సంఘం జిల్లా నాయకులు దేవేంద్రప్ప, వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షులు యల్లప్ప, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు స్వామిదాస్, ఎస్సీ ఎస్టీ నాయకులు జన్ని మస్తాన్, తదితరులు మాట్లాడుతూ దేశంలో 1991లో వచ్చిన నూతన ఆర్థిక విధానాలతో చేతివృత్తులు నాశనం అవడమే కాకుండా కార్పొరేట్ శక్తులు ప్రవేశంతో పూర్తిగా క్షీణించాయన్నారు. దేశంలో 2000లో సెలూన్ పరిశ్రమగా ప్రారంభమై 2010 నాటికి కార్పొరేట్ సంస్థలు చొరబడ్డాయన్నారు. దీని ప్రభావం ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు గుంతకల్లులోనూ పడి కార్పొరేట్ సెలూన్ దుకాణాలు ఏర్పాటయ్యాయన్నారు. ఇతర కులాల, మతాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులు నిర్వహిస్తున్నారన్నారు. దీంతో ఆ వృత్తి మీదే ఆధారపడి జీవిస్తున్న క్షవర వృత్తిదారులు వారితో పోటీ పడలేక పనులు లేక కుటుంబ పోషణ భారమైందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే చిన్నచిన్న షాపులు, బంకులు పెట్టుకుని క్షవర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారు ఇతర పనులకు వెళ్లాల్సి వస్తుందన్నారు. లేదా కార్పొరేట్ సంస్థలు నిర్వహిస్తున్న షాపుల్లోకి పనికి పోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణంలో నిర్వహిస్తున్న కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించడంతోపాటు భవిష్యత్తులో రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్, పట్టణ కార్యదర్శి సురేంద్ర, సిఐటియు నాయకులు తిమ్మప్ప, కెవిపిఎస్ నాయకులు రాము నాయక్, సంచార జాతుల సంఘం రాష్ట్ర నాయకులు కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు

ఉద్యానవన శాఖ అధికారిణి శైలజ



అవగాహన కల్పిస్తున్న అధికారులు, శ్రాస్తవేతలు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తే అరటిలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవన అధికారిణి శైలజ సూచించారు. శనివారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సాగుచేసిన అరటి పంటను పరిశీలించి సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రేకులకుంట పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రమణ్యం అరటి పంట సాగులో పాటించల్సిన యాజమాన్య పద్ధతులు, సాగు రకాలు, ప్రముఖ్యత, టిష్యూకల్చర్ మొక్కల ఎంపిక, సమగ్ర పోషక యాజమాన్యం, సిగేటోకా ఆకుమచ్చ తెగులు నివారణ, చర్యలపై క్షుణ్ణంగా వివరించారు. ఉద్యానవవ శాఖ అధికారిణి శైలజ మాట్లాడుతూ నాణ్యమైన కాయల దిగుబడి కోసం బనానా ఫ్రూట్ కేర్ యాక్టివిటీ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ఇకపోతే కొత్తగా వేసుకున్న మామిడి, బొప్పాయి, దానిమ్మ, అంజూర, నేరేడు, జామ పండ్ల తోటలకు నలభై శాతం సబ్సిడీ ప్రోత్సాహం ఉద్యాన శాఖ ద్వారా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త త్రికల మాధవి, ఉద్యాన సిబ్బంది విజయశాంతి, గుల్ ఫరీష, ఓబుళపతి, రైతులు పాల్గొన్నారు.

సిఎంఎన్ ఆసుపత్రి సీజ్

అనంతపురం : నగరంలోని రామచంద్ర నగర్‌లో ఉన్న సిఎంఎన్ ఆసుపత్రిని డిఎంహెచ్ఒ ఇబి దేవి శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం ఓ మహిళకు అబార్షన్ చేయగా వికటించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు వెళ్తూ మార్గంమధ్యలో మృతిచెందిన విషయం తెలిసిందే అన్నారు. అయితే బాధితురాలి మృతదేహానికి గుత్తి ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయడంతోపాటు గుత్తి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసుల ద్వారా తెలిసిందన్నారు. కేసును సుమోటాగా స్వీకరించి రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో వెళ్లి ఆసుపత్రికి వెళ్లి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అయితే ఆసుపత్రి మూసి ఉండటం, ఫోన్ చేయగా స్పందించకపోవడంతో ఆసుపత్రికి మరో తాళం వేసి సీజ్ చేసినట్లు వివరించారు. ఈ తనిఖీలో విఆర్ఒ నాగవేణి, పోలీస్ కానిస్టేబుల్ ప్రసాద్‌నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఇఒ గంగాధర్, లీగల్ అడ్వైజర్ ఆశారాణి, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఎం.విజయశ్రీ బాధ్యతల స్వీకరణ



ప్రిన్సిపల్‌కు బొకే అందజేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల 17వ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎం.విజయశ్రీ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో పేథాలజీ ప్రధాన విభాగాధిపతిగా పని చేస్తున్న ఎంవిజయశ్రీకి అదనపు వైద్య విద్యా సంచాలకులు, ప్రిన్సిపాల్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు అవకాశం కల్పించారు. ఈమేరకు పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్‌సోనియా నుంచి పూర్తిగా బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఆఫీసు సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్‌సోనియా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, ఆఫీసు పర్యవేక్షకులు అతావుల్ల, మౌలాసాబ్ తదితరులు పాల్గొన్నారు.

కంకరవేసి.. రోడ్డు మరచి..!

◆ ముప్పులకుంట - రాయలప్పదొడ్డి రోడ్డు నిర్మాణానికి వీడని గ్రహణం
◆ నీటిమూటలుగా పాలకుల హామీలు
◆ రోడ్డు వేయాలంటూ గ్రామీణుల వేడుకోలు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

గ్రామాల అభివృద్ధిపై పాలకుల మాటలు కోటలు దాటుతున్నా చేతలు గడప దాటడం లేదు. రోడ్డులేని గ్రామాలు కన్పించకూడదంటూ గొప్పలు చెబుతుండగా క్షేత్రస్థాయిలో ఇప్పటికీ చాలా గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక గ్రామీణలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు నిదర్శనంగా బ్రహ్మసముద్రం మండలం ముప్పులకుంట-రాయలప్పదొడ్డి రోడ్డు నిలుస్తోంది. ఈ గ్రామాలకు రోడ్డు వేస్తామంటూ పాలకులు పలుమార్లు హామీ ఇచ్చారే తప్పా రోడ్డు వేయలేదు. కంకర పరిచి రోడ్డు వేయకుండా వదిలేశారు. దీంతో ఈ దారి గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు లక్ష్మీదేవమ్మ, రఘువీరారెడ్డి, కెవి.ఉషశ్రీచరణ్‌లు మంత్రులుగా పని చేశారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహించినా ఆ నియోజకవర్గం పరిధిలోని బ్రహ్మసముద్రం మండలంలో రోడ్ల దుస్థితి ఎగుడుదిగుడుగానే ఉంది. ముప్పులకుంట గ్రామ శివారు నుంచి బొమ్మగానిపల్లి, కన్నేపల్లి మీదుగా రాయలప్పదొడ్డి వరకు దాదాపు 15 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంది. 2017-18 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి హయాంలో నూతన రోడ్డు నిర్మాణం పేరుతో కంకర పరిచారు. కంకర వేశారు గానీ రోడ్డు వేయకుండా వదిలేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రోడ్డు కంకర రాళ్లతోనే దర్శనమిస్తోంది. ఈ రోడ్డు మార్గం గుండా రాయదుర్గం, మొలకల్మూరు, బళ్లారి, కళ్యాణదుర్గానికి రాకపోకలు సాగిస్తుంటారు. వీటితో పాటు ముప్పలకుంట క్రాస్, బొమ్మగానిపల్లి, తండా, కన్నేపల్లి, రాయలప్పదొడ్డి, యాటకల్లు, తీటకల్లు, కుర్లగుండ, కొత్తిండ్లు, ముద్దలాపురం, గుడిపల్లి, గుడిపల్లి పైదొడ్డి, బుడిమేపల్లి తదితర గ్రామాల ప్రజలు ఈ మార్గం గుండా నే ప్రయాణించాల్సి వస్తుంది. కంకరతో తేలిన ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం 108 కూడా ఈ గ్రామాలకు రాని దుస్థితి నెలకొంది. రైతులు పండించిన పంటలను సైతం ఈ దారి గుండా పట్టణాలకు తీసుకుని వెళ్లలేని పరిస్థితి ఉంది. దాదాపు ఐదు కిలోమీటర్ల ఇలా రోడ్డంతా కంకర ఉండడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటి నూతన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అయినా ఈ రోడ్డు దుస్థితి గురించి పట్టించుకుని తారు రోడ్డు వేస్తారని ఆయా గ్రామీణ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. రోడ్డు విషయంపై ఎమ్మెల్యే అమిలినే వ్యక్తిగత సహాయకులను రాకేష్‌ను ప్రజాశక్తి వివరణ కోరగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా ఉన్నత అధికారులకు పంపామని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని చెబుతున్నారు. అధికారులు స్పందించని పక్షంలో ఎమ్మెల్యే సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారనీ చెబుతున్నారు.



కంకర రాళ్లతో నిండిన ముప్పలకుంట-రాయలప్పదొడ్డి గ్రామ రహదారి


ప్రయాణం నరకప్రాయం



కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి గ్రామానికి చేరాలంటే కంకరతేలిన రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా ఉంది. ఈ దారిపై అడవి మృగాల సంచారం ఎక్కువగా ఉంది. ఇలాంటి ప్రాంతంలో రోడ్డు సరిగా లేకపోవడం ప్రయాణికులను మరింత ఇబ్బందలకు గురి చేస్తోంది. ప్రభుత్వం, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

అఖిలేష్ రెడ్డి, బొమ్మగానపల్లి.

రోడ్డు ఏర్పాటు చేయాలి



యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి. రోడ్డు సరిగా లేకపోవడంతో దీనిపై జరిగిన ప్రమాదాల్లో గడిచిన 10 ఏళ్లలో దాదాపు పదిమంది వరకు మరణించారు. మరిన్ని మరణాలు సంభవించకుండా రోడ్డును వేయాలి.

ఆదినారాయణ రెడ్డి, బొమ్మగానిపల్లి, సర్పంచి.

ఉన్నతాధికారులకు నివేదించాం

రోడ్డు నిర్మాణం మరమ్మత్తుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పిఎంజిఎస్‌వై కింద నివేదికను గతంలోనే అందజేశాం. నిధులు వచ్చిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభిస్తాం. ఈ రోడ్డు నిర్మాణంతో పాటు పోలేపల్లి నుంచి భైరవానితిప్ప వరకు దాదాపు మూడున్నర కిలోమీటర్ల మేర రూ.1.20కోట్లతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేశాం.

ప్రసాద్, పిఆర్ ఇంజినీర్, బ్రహ్మసముద్రం.

నిమజ్జనం.. యువత కోలాహలం..!



ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఈ వారం ఘనంగా జరిగాయి. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు కొలువుదీరాయి. యువత పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు కోలాహలం కన్పించింది. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా మండపాల వద్ద డ్యాన్సులతో సందడి చేశారు. నిజమ్జనం రోజు రంగులు చల్లుకుంటూ యువత ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు, పట్టణ ప్రాంతాల్లో ఐదు రోజులకు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు. నిజమజ్జనంలో భాగంగా సమస్యాత్మకంగా ప్రాంతాలైనా కదిరి, హిందూపురం ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకుండా నిజమజ్జన కార్యక్రమాలను పోలీసులు పూర్తి చేశారు. కాగా తాడిపత్రి పట్టణంలో జరిగిన నిమజ్జనం సందర్భంగా టిడిపి మద్దతుదారుల మధ్య ఘర్షణ నెలకొంది. దీనిపై పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో నిజమజ్జన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసులు ఆదేశించిన నేపథ్యంలో ఆ గ్రామ దళిత కాలనీ వాసులతో వివాదం నెలకొంది. పోలీసులు దళిత యువకులపై అకారణంగా లాఠీఛార్జి చేశారంటూ దళిత కాలనీవాసులు ఆరోపించగా.. విధుల్లో ఉన్న పోలీసుల చొక్కా పట్టుకునేందుకు తాము అలా ప్రవర్తించాల్సి వచ్చిందంటూ పోలీసులు వివరణ ఇచ్చారు.

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరోసారి తన మాటలతో రైతుసంఘం నాయకులపై రెచ్చిపోయారు. ఎమ్మెల్యే స్థాయిని మరిచి ఏకంగా 'తంతానంటూ' బూతులతో రెచ్చిపోయారు. అనంతపురం జిల్లా గుత్తి, పామిడి ప్రాంతాల్లో సోలార్ భూ నిర్వాసిత ప్రాంతాల్లో పరిశీలనకు వెళ్లిన ఎపి రైతు సంఘం నాయకులపై ఎమ్మెల్యే ఫోన్‌లో బూతుపురాణం అందుకున్నారు. మీకేమి పని అక్కడ అంటూ మండిపడ్డారు. ఆ తరువాత గుత్తిలో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే అక్కడికి తన అనుచరులను పంపి బెదిరించే ప్రయత్నం చేయడం గమనార్హం. ఎమ్మెల్యే బెదిరింపులకు దిగడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఏదైనా సంఘాలు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే ఈ రకంగా బెదిరింపులకు దిగడం విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రజాప్రతినిధిగా సమస్యలను అందరి నుంచి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాల్సిందిపోయి. ఈ రకంగా సమస్యను వెలుగులోకి రానివ్వకుండానే అడ్డుకోవాలని ప్రయత్నించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు.

ఈ వారంలోనూ రైతులకు ఎరువులు, యూరియా కష్టాలు తప్పలేదు. వీటి కోసం ఆర్‌బికెలు, సొసైటీ కేంద్రాలు, ప్రయివేటు ఫర్టిలైజర్స్ షాపుల వద్ద రైతులు రోజుల తరబడి ఎదురు చూశారు. ఓ వైపు అధికారులు రైతులందరికీ యూరియా అందుబాటులో ఉందని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం ఈ పరిస్థితి కనిపించలేదు.

దేశ ప్రయోజనాలను కాపాడేందుకు పనిచేయాలి

ప్రజాశక్తి-రాయదుర్గం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రయోజనాలు కాపాడటంతోపాటు సార్వభౌమత్వ పరిరక్షణకు పని చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. భారతీయ సరుకుల దిగుమతులపై 50శాతం సుంకాన్ని పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడానికి నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శనివారం రాయదుర్గంలోని వినాయక కూడలిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున, నాగార్జున మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన సుంకాల పెంపుతో దేశ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రధానంగా ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోతాయన్నారు. ట్రంప్ పెంచిన సుంకాల వల్ల సముద్ర ఉత్పత్తుల ధరలు పడిపోయి సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంటారన్నారు. అదేవిధంగా అమెరికా వీసాలకు నిబంధనలను కఠినతరం చేయడం, కాల పరిమితిని తగ్గించడం, జరిమానాల విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యను అభ్యాసం చేయాలని కలలు కంటున్న విద్యార్థుల ఆశలు నిరాశగా మిగులుతాయన్నారు. ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్న ఇప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్పందించి పెంచిన సుంకాలపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, శివ, రమేష్, అంజి, నాగ, అశోక్, మరియు సిపిఐ నాయకులు దుర్గప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా నిరసనలు

గుంతకల్లు : భారత దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లపై ప్రజలు తిరగబడాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ట్రంప్ సుంకాలను వ్యతిరేకిస్తూ శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో సిపిఎం,సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఇండియా ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకమును వసూలు చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే సుంకాలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు జగ్గలి రమేష్, రామునాయక్, రంగమ్మ, తిమ్మప్ప, సిపిఐ మండల కార్యదర్శి రాము, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు వెంకట నాయక్, దాసరి శ్రీనివాసులు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు జిలాన్ షేక్షావలి, బాషా, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు


రాయదుర్గంలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

పెద్దపప్పూరు : వామపక్షాల పిలుపు మేరకు అమెరికా విధించిన సుంకాలను నిరసిస్తూ సిపిఐ చింతా పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజవర్గ సిపిఐ కార్యదర్శి టి.రంగయ్య, మండల నాయకులు నాగ రంగయ్య, రామకృష్ణ, నారాయణరెడ్డి, తుండు రాముడు, గొర్ర మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

మాజీమంత్రి దేవినేని ఉమ, విప్ కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమ

ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి పరిశీలకులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక సీతారామాంజనేయ సత్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి సొంతగడ్డ అనంతపురంలో చేపట్టిన 'సూపర్ సిక్స్-సూపర్ హిట్'కు భారీగా తరలిరావాలన్నారు. అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్షాలకు గెలుపునకు అవకాశం ఇవ్వకుండా అన్నిస్థానాలలో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముసుగు వేసుకొస్తున్న ప్రతిపక్షాన్ని నామరూపం లేకుండా చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతత్వంలో జిల్లాలో అసంపూర్తిగా ఉన్న నీటి ప్రాజెక్టులు పూర్తి అవుతాయన్నారు. అంతకుముందు పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, టిడిపి పట్టణ, మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, పురపాలక మండలి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేద్దాం

అహుడా చైర్మన్ టిసి వరుణ్

ప్రజాశక్తి-అనంతపురం



సమావేశంలో మాట్లాడుతున్న అహుడా చైర్మన్ టిసి వరుణ్

అనంతపురంలో ఈనెల 10వ తేదీన జరగబోయే 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను విజయవంతం చేద్దామని అహుడా చైర్మన్ టిసి వరుణ్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం నగరంలోని కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులతో సమావేశమై సభపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయోత్సవ సభకు సిఎం చంద్రబాబుతోపాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హాజరవుతారన్నారు. కావున జిల్లావ్యాప్తంగా జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సభకు రావాలని ఆడపడుచులకు ఆహ్వానం

ప్రజాశక్తి-అనంతపురం


మహిళలను ఆహ్వానిస్తున్న సంగా తేజస్విని

సూపర్ సిక్స్ విజయోత్సవ సభకు హాజరు కావాలని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలో డివిజన్ల వారీగా గడప గడపకూ వెళ్లి మహిళా మణులకు బొట్టు పెట్టి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు స్వప్న, వడ్డే భవాని, శోభ, కంఠా దేవి, మహేశ్వరి, వరాలమ్మ, వెంకటలక్ష్మి, అశ్విని, శశికళ, అక్షిత, ఫరీద, మాధవి, కల్పన, గీత, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎంపి, ఎమ్మెల్యేకు భగత్‌సింగ్ ఆటో యూనియన్ నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్


ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ నేతలు

అనంతపురం నగరంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని భగత్ సింగ్ ఆటో డ్రైవర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్టీఆర్ శ్రీనివాసులు, అధ్యక్షులు ఆజాం బాషా, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లను కలసి వినతి పత్రం అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి డిగ్రీ పేజీలు చదువుకున్న యువత ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేక ఆటో రంగాన్ని ఎంచుకొని ఆటలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పు తీసుకొచ్చి ఆటోలు తెచ్చి నడపకుంటూ ఇంటి అద్దెలు పిల్లల చదువులు ఆరోగ్యం తదితరవి అవసర తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాపిడో సంస్థలు నగరంలో ప్రవేశించి మిషన్ల రూపంలో డ్రైవర్ల నుంచి దండుకుంటున్నారు. కూటమిన్ ప్రభుత్వంలో శ్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం అమలు చేయడంతో ప్రైవేట్ రమణ రంగంపై ఆధారపడి ఉన్న ఆటలు తదితరవి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రాపిడో సంస్థలు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కోశాధికారి ఆదినారాయణ, ఎఫ్ టు యు కార్యదర్శి హాజీవలి, అధ్యక్షులు రాజు, ఏఐటీసీ కార్యదర్శి కృష్ణ నాయక్, అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

బొమ్మనహాల్ : ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయులను శనివారం మండల పరిధిలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలు, ఎంపిడిఒ విజయభాస్కర్, ఎంఇఒ మల్లికార్జున, ఎంఆర్‌సి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

ఇంటింటి క్లస్టర్ విధుల కేటాయింపుపై సచివాలయ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్


అనంతపురంలో వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరించకూడదని సచివాలయ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటి క్లస్టర్ విధులను కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శనివారం నగరంలోని సచివాలయ ఉద్యోగులు స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ప్రభుత్వ ఉద్యోగులమని, బానసలు కాదన్నారు. ప్రభుత్వం తమకు రావాల్సిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, పెండింగ్ అరియర్స్, ప్రమోషన్స్ ఛానల్, ఉద్యోగోన్నతులు కల్పించకుండా సమస్యలు సృష్టించడం మంచిది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోవడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జెఎసి నాయకులు డి.సుధాకర్, వి.లక్ష్మీనారాయణ, యు.మల్లికార్జున జెఎసి నాయకులు రామకృష్ణ, చీరాల చంద్ర, శివ శంకరయ్య, వరప్రసాద్, వీరనారప్ప, వినయ్, ముత్యాలరాజు, హనుమంతు, విద్యాసాగర్‌రెడ్డి, వి.విమల, మౌలాలమ్మ, పర్వతరెడ్డి, తేజశ్రీ, ఆదినారాయణ, హరినాథ్‌రెడ్డి, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గుత్తిలో శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులతో డోర్ టు డోర్ సర్వే, క్లస్టర్ మ్యాపింగ్ కార్యక్రమాలను చేయించరాదన్నారు. సచివాలయ ఉద్యోగుల భవిష్యత్తును సంరక్షించే అనుకూల పరిస్థితులను ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల కార్యాచరణ సమితి నాయకులు ఎస్.చిన్న గంగాధర్, సుమలత, మంజుల, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని వివిధ వార్డు, సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు వాట్సప్ సర్వీస్, క్లస్టర్ మ్యాపింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ విధులు బహిష్కరించి నిరసన చేపట్టినట్లు తెలిపారు. వార్డు సచివాలయ ఉద్యోగులు పడుతున్న బాధలను యూనియన్ ద్వారా అధికారులకు వినతిపత్రాల ద్వారా తెలిపినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోగా రోజురోజుకు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వీర్యం చేసేలా అధికార వర్గాలు ప్రవర్తిస్తున్న వైఖరిని నిరసిస్తున్నట్లు చెప్పారు. గతంలో వాలంటీర్లు చేస్తున్న పనిని కూడా ప్రస్తుతం తమకు అదనపు బాధ్యత అప్పగిస్తూ ఇంటింటికీ తిరిగేలా చేస్తున్నట్లు ఆరోపించారు.

పామిడి : పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ సచివాలయ ఉద్యోగులు శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం సచివాలయానికి చేరుకుని వినతిపత్రం అందించారు.

'అన్నదాత పోరు' పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం


పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

రైతన్నలకు తోడుగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన చేపట్టనున్న 'అన్నదాత పోరు' ర్యాలీని విజయవంతం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణణాతీతంగా మారాయన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో గత ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. అయినా ఎలాంటి పరిహారం ఇచ్చిన పాపానపోలేదన్నారు. విత్తనాల నుంచి సరైన సమయంలో ఎరువులు కూడా సరఫరా చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఆర్‌డిఒకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు వివరించారు.

నార్పల : రైతాంగం సమస్యలపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 9వతేదీన నిర్వహించనున్న 'రైతుపోరు-అన్నదాల గోడు' ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల సమస్యలపై కనీస శ్రద్ధ చూపలేదన్నారు. ముఖ్యంగా ఎరువుల సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కావున ర్యాలీలో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఖాదర్‌వలిఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్‌బాషా, జిల్లా యువజన విభాగం నాయకుడు సొహైల్, ఎంఎస్ నాయుడు, కొవ్వూరి సంజీవరెడ్డి, ఈడిగ రవి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

జిల్లా కేంద్రంలో ఈనెల 10వతేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఉన్న ఫంక్షన్ హాల్లో 'సూపర్ హిట్' విజయోత్సవ సభకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జోనల్-5 ఇన్‌చార్జి కోవెలముడి రవీంద్ర, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అబ్జర్వర్ పర్వీన్‌తాజ్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ బాబ్జీ, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చాక విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. దీంతో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిఎం చంద్రబాబుతోపాటు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, కూటమి నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ఈ సభకు శింగనమల నియోజకవర్గ నుంచి టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, పసుపుల శ్రీరామిరెడ్డి, ఓబుళపతి, రవీంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాప్తాడు : ఈనెల 10వతేదీన నిర్వహించనున్న సూపర్ సిక్స్-బిసూపర్ హిట్ సభను విజయవంతం చేద్దామని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశంచేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, పరచూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, రాప్తాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలచర్ల ముత్యాలప్ప, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయం కలిగించొద్దు

అనంతపురం : చంద్రబాబు జిల్లా పర్యటన సందర్భంగా ఈనెల 10వతేదీన ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం తన కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశమై ట్రాఫిక్ నియంత్రణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తోపాటు కూటమి నాయకులు హాజరవుతారన్నారు. విజయోత్సవ సభలో పార్కింగ్ ఏరియా, ట్రాపిక్ సమస్యలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి ఛైర్మన్ రామరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' బిల్లులు చెల్లించాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న కూలీలు, వ్యకాసం నాయకులు

నార్పల : పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పథకం బిల్లులు చెల్లించాలని కోరుతూ ఉపాధి శ్రామికులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శ్రామికులకు 8 నుంచి 10 వారాల బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ ఎంపిడిఒ శైలజారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం నాయకులు ఎర్నాగప్ప, రాజశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, నారాయణస్వామి, ఆంజనేయులు, రామకృష్ణ, లక్ష్మమ్మ, లక్ష్మీనారాయణ, తిరుపాలు, షరీఫ్, వెంకట్‌రాముడు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

డి.హీరేహాల్ : ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మండలంలోని హొసగుడ్డం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సునీతను శనివారం స్థానిక పాఠశాలలో గ్రామపెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు డిస్ వన్నూరప్ప, విద్య కమిటీ ఛైర్మన్ రాజు, గ్రామ యువత కెబి.మంజు, ఎర్రిస్వామి, గులెప్ప, చిదనంద, అనిల్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బృందం పర్యటన

పుట్లూరు : మండలంలోని నారాయణపల్లి గ్రామంలో సామాజిక తనిఖీ బృందం శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా సామజిక తనిఖీ, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ బృందం సభ్యులు ఎస్ఆర్‌పి వై.లక్ష్మీనారాయణ, బి.కన్నారెడ్డి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం వేతనదారుల హక్కులు, సౌకర్యాలు, వేతన రేటు, తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అలివేలమ్మ, ఎపిడి పుల్లారెడ్డి, ఎపిఒ తులసీప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవి, చల్లా రాజశేఖర్ నాయుడు, చల్లా రామ్మోహన్ నాయుడు, చలపతినాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్‌నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌పి ఎస్‌టి రామాంజనేయులు, రవికుమార్ శివప్రసాద్, మల్లికార్జున, మల్లికార్జున, సుబ్రమణ్యం, రవీంద్ర, గంగప్ప, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

12.6 టన్నుల యూరియా పంపిణీ


ఎరువుల కోసం క్యూలో ఉన్న రైతులు

శింగనమల : శింగనమల సహకార సొసైటీ కార్యాలయం వద్ద 12.6 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు సింగల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన రైతులందరికీ సకాలంలో యూరియా, ఎరువులు అందిస్తామని తెలిపారు. రైతు ఆధార్ కార్డుకు రెండు మూటల యూరియా ప్రకారం 12.6 టన్నులు యూరియాను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ సీఈవో రసూల్, సలకంచెరువు సూర్యనారాయణ రెడ్డి, గురుగుంట్ల నారాయణస్వామి, కుళ్లాయి స్వామి, ఉమాదేవి మసుద్‌వలి, రైతులు పాల్గొన్నారు.


నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

శెట్టూరు : మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామానికి చెందిన కురుబ ఈశ్వరప్ప (65) గ్రామ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తన భార్యతో 25ఏళ్ల క్రితం విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారన్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన ఈశ్వరప్ప తిరిగి రాలేదు. అయితే శనివారం మృతుడి అన్న కోడలు జ్యోతి పొలం పనులకు వెళ్లి తోటలో చూడగా ఉరేసుకుని కనిపించాడు. ఆమె వెంటనే బంధువులకు గ్రామస్తులకు సమాచారం అందించింది. మృతుడి అన్న కురుబ గోవిందప్ప ఫిర్యాదు మేరకు శెట్టూరు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పామిడి : మండల పరిధిలోని జి.కొట్టాల సమీపంలోని కొండల దాపున అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎఫ్ బియ్యాన్ని పోలీసులు, రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో పోలీసులు రేషన్ నిల్వ ఉంచిన స్థలానికి చేరుకుని సుమారు 40 బస్తాలు (12 క్వింటాళ్లు) బియ్యాన్ని సీజ్ చేసి గుంతకల్ స్టాక్ పాయింట్‌కు తరలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు రవికుమార్

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, సయ్యద్, ఆంజనేయులు, రాధాకృష్ణ, సఫాద్, హరినాథ్, ఉపాధ్యాయినులు కళ్యాణి, నసీమా, నాగేంద్రమ్మ, రామతులసి, పద్మావతి, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయండి

బెలుగుప్ప : ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసినందుకు విజయోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.అనిల్‌కుమార్, ఎంపిడిఒ టి.లక్ష్మణ్, టిడిపి నాయకులు నరసాపురం ప్రసాద్, ఆవులన్న సర్పంచ రామ్మోహన్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

నోటి పరిశుభ్రతపై అవగాహన

రాయదుర్గం రూరల్ : మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నోటి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డెంటిస్ట్ పద్మజ నోటి శుభ్రతకు పాటించాల్సిన జాగ్రత్తలు, నోటి దుర్వాసనకు కారణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ, మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త ఫరీసా పిర్దోస్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు బాబు, విజయ్‌కుమార్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, అమీర్‌హుస్సేన్, రఘు, చంద్రశేఖర్, ఆంజనేయులు, నాగమణి, వనిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కోదండరాములు, నారాయణ, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

జంబుకేశ్వర స్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

రాయదుర్గం : దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న పట్టణంలోని జంబుకేశ్వర స్వామి ఆలయంలో శనివారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈమేరకు దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రాణి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాలక మండలి అధ్యక్షులుగా రేకులకుంట సత్యనారాయణ, సభ్యులుగా రామాంజనేయులు, లక్ష్మీదేవి, నాగమణి బాయి, శ్యామిలీ భరద్వాజ్, ఇందుమతి, రంగా కరిబసవ, హరి, ప్రహ్లాద ప్రమాణస్వీకారం చేశారు.

నేడు గూగూడు ఆలయాల మూసివేత

నార్పల : చంద్రగ్రహణం సందర్భంగా మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలసిన కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలను ఆదివారం మూసివేయనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 1గంట నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకూ ఆలయం మూసివేయనున్నట్లు తెలిపారు. తర్వాత ఆలయాలను శుద్ధి చేసిన తర్వాత భక్తులకు స్వామివార్ల దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరారు.

ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఆడపిల్ల రక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఆర్డీవో వసంతబాబు సూచించారు. శనివారం స్థానిక కెజిబీవీలో ఆడపిల్లల రక్షణ, బాల్యవివాహాల నిర్మూలణ, చట్టాలపై ఎస్ఒ నాగజ్యోతి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్ష చూపకూడదన్నారు. బాల్యవివాహాలను నిర్మూలించాలని, ఇందులో స్థానిక సంస్థల ప్రతినిధులకు అత్యంత బాధ్యత ఉంటుందన్నారు. బాల్యవివాహం ఒక సామాజిక వ్యాధి అని, బాల్య వివాహాలు చేసే శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ మాట్లాడుతూ ఆడపిల్లలకు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. అనంతరం ఆడపిల్లలను రక్షిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ లక్ష్మీప్రసన్న, ప్రొడక్షన్ అధికారి (పోక్సో) చంద్రకళ, ట్రైనీ ఎస్ఐ చైతన్య ప్రసన్న, సూపర్ వైజర్ రాధా, ఐసీపీఎస్ సిబ్బంది కమలాక్షి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో వక్తలు



మాట్లాడుతున్న ఆర్డీఓ వసంతబాబు

నార్పల : మండలం పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపిఒ భారతి, ప్రిన్సిపాల్ సంగీతకుమారి ఆధ్వర్యంలో ఆదివారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కిషోర్ బాలికలకు బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల ఆహారం హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, 181, 100పై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డివి నారాయణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి, భారతి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల పరిధిలోని హొన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఐసిడిఎస్ సిసి నాగమణి శనివారం మహిళా చట్టాలు, భద్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బాలికల సంరక్షణ, మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు, గుడ్‌టచ్, బాడ్‌టచ్‌పై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తిరుపాల్ బాయి, నర్స్ మల్లమ్మ, అంగన్వాడీ టీచర్లు సుజాత, ఉమా, లక్ష్మీదేవి, ఆశావర్కర్లు, బాలికలు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం తనిఖీ

ప్రజాశక్తి-నార్పల



రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీ సిఇఒ శివశంకర్

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సిఇఒ శివశంకర్, డిప్యూటీ సిఇఒ వెంకటసుబ్బయ్య శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రెండేళ్ల మండల పరిషత్ నిధుల వివరాలు, అందుకు సంబంధించిన రిజిస్టలను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత మండలంలో సచివాలయాల పనితీరు, గ్రామాల్లో జరుగుతున్న వివిధ సర్వేలు, ఉపాధి హామీ పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి, ఎంత మంది శ్రామికులు పనులకు వెళ్తున్నారనే అంశాలను ఎంపిడిఒ మమతాదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శైలజారాణి, కార్యాలయ పర్యవేక్షణాధికారి శేషారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుభాన్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్‌నాథ్‌రెడ్డి, టైపిస్ట్ జగన్నాథ్‌రెడ్డి, ఉపాధి హామీ ఎపిఒలు ఎర్రమ్మ, రమేష్ రామారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎబి మీటింగ్ నిర్వహించాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ (ఐఎబి) వార్షిక సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు సకాలంలో పంటలు వేసుకోవడానికి వీలుగా నీటి కేటాయింపులు ఎంత మేరకు జరుగుతాయో, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఎంత మేరకు ఉందో నిర్ణయించి, అందుకు సరిపడా రైతులు పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా ప్రతిఏటా ఆగస్టు నెలలో వార్షిక ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు మీటింగ్ నిర్వహించేవారన్నారు. అయితే ప్రస్తుతం ఇంతవరకు సమావేశం నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. జిల్లాకు సాగునీటి కోసం ఏకైక వనరుగా ఉన్న హెచ్ఎల్‌సికి నీరు ఎప్పుడు వదులుతారో, ఎంతకాలం నీటి లభ్యత ఉంటుందో తెలియక రైతులు పంటలు సాగు చేసుకోలేకపోతున్నారన్నారు. కావున వెంటనే ఐఎబి మీటింగ్ నిర్వహించి ఆయా సంతేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.

12లోపు పంట నమోదు చేయించుకోండి

ఉరవకొండ : ఈనెల 12వతేదీలోపు రైతులు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులు సాగు చేసిన పంట వివరాలతో కూడిన అప్లికేషన్‌ను మీ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందికి అందజేసి నమోదు చేసుకోవాలన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

రాయదుర్గం : పట్టణంలోని ఆత్మకూరు వీధిలో మస్జిదే అహ్మద్ రజా కమిటీ ఆధ్వర్యంలో శనివారం 'మీలాద్ రక్తదాన శిబిరం' ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కులమాతాలకు అతీతంగా యువకులు పెద్దఎత్తున వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ, కార్యదర్శి హబీబుర్రహ్మాన్, సభ్యులు ఫైజుల్లా, హబీబ్, అల్లాబకాష్, ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు వీరన్న, మానవతా కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, కో కన్వీనర్ సలీంమాలిక్, ఖాజీ మొహమ్మద్ సైపుల్లా, షర్మస్, అహ్మద్, రఫీక్, నిజాముద్దీన్, అబుబక్కర్, మహమ్మద్, ఖాజా, నజీర్, ఇనాయత్, ఇబ్రహీం మరియు అహ్లే సున్నత్ వ జమాత్ యువకులు పాల్గొన్నారు.

సుఖ వ్యాధుల నివారణపై ప్రచారం

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర ప్రభుత్వం, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు రాయదుర్గం ప్రాంతీయ ఆసుపత్రి ఐసిటిసి విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్, సుఖవ్యాధుల నివారణపై శనివారం విస్తృత ప్రచారం చేశారు. ఇందులో భాగంగా హెడ్ నర్స్ సునీత, బేబీ స్టాఫ్ ఆధ్వర్యంలో ఎపి సాక్స్ ఐఇసి పోస్టర్లను పంపిణీ చేశారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో అవగాహన ర్యాలీ, ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలా జీవించాలి, సుఖ వ్యాధులు, చికిత్స, చెడు వ్యసనాలు, డ్రగ్స్, మాదకద్రవ్యాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ అల్తాఫ్, టిబి యూనిట్ స్టాఫ్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషయన్ సురేష్, శశికళ, జనరల్ కౌన్సిలర్ నాగరాజు, మాస్ ఎడ్యుకేషన్ స్టాఫ్ నాగమణి, ఆరోగ్య కార్యకర్త, ప్రైవేట్ వర్కర్స్ సుధ, ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలకు పరామర్శ

ప్రజాశక్తి-పుట్లూరు



కార్యకర్తను పరామర్శిస్తున్న సాంబశివారెడ్డి

మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి శనివారం పరామర్శించారు. ఇందులో భాగంగా అరకటవేముల గ్రామంలో వైసిపి నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి భార్య అమరావతి అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అలాగే సూరేపల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్త నాగశేఖర్‌ను కలుసుకుని ధైర్యం చెప్పారు. ఓబులాపురం గ్రామానికి వెళ్లి జిల్లా కార్యదర్శి రమణా యాదవ్ తండ్రి కిష్టయ్యను పరామర్శించి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకున్నారు. కుమ్మనమలలో వినాయక చవితి నిమజ్జన సందర్భంగా గాయపడిన కార్యకర్తలు శ్రీనివాసులు, నాగార్జునలను కలిసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంగన్నపల్లి గ్రామంలో బైక్ ప్రమాదంలో మరణించిన కార్యకర్త సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ మూలి వెంకట్రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల సాగుపై 'అనంతలక్ష్మి' క్షేత్ర పర్యటన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

అనంతపురం : కూరగాయలు, పండ్ల మొక్కల సాగు విధానంపై పరిశీలించేందుకు పట్టణం లోని ఇటుకలపల్లి సమీపంలో ఉన్న అనంతలక్ష్మి పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఇందులో భాగంగా ఉద్యాన పంటల వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి సేంద్రియ పద్ధతిలో పంటలు ఎలా పండించాలి, వ్యవసాయంలో వాడే పరికరాలు, ఎరువుల వినియోగం వంటి విషయాలను ప్రత్యక్షంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అనంతరాముడు, సిఎఒ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు శాలిని పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

ఉరవకొండ : విడపనకల్ మండల పరిధిలోని వి.కొత్తకోట గ్రామం నుంచి రూపనగుడికి వెళ్లే రాస్తా రహదారికి ఇరువైపులా అడ్డంగా ఉన్న కంపచెట్లను శనివారం తొలగించారు. సమస్యలను స్థానికులు సర్పంచ తిమ్మరాజు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన జెసిబి సాయంతో కంపచెట్లను తొలగించారు.